సమాచార హక్కు చట్టం వజ్రాయుధం



యద్దనపూడి: సమావేశంలో మాట్లాడుతున్న పర్చూరు ఏడీఏ మోహన్‌రావు


కొరిశపాడులో సమాచార హక్కు చట్టం కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అధికారులు


బల్లికురవలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్


కారంచేడులో అవగాహన కల్పిస్తున్న ఏఓ సుధీర్‌బాబు

● సమాచార హక్కు చట్టంపై అవగాహన

బల్లికురవ/మేదరమెట్ల/జే.పంగులూరు: సమాచారాన్ని పొందే హక్కును సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులకు కల్పించిందని.. ఇది ఓ వజ్రాయుధం అని బల్లికురవ తహసీల్దార్ ఎం. సుభద్ర అన్నారు. శనివారం బల్లికురవలోని మండల పరిషత్ కార్యాలయంలో సమాచార చట్ట హక్కు కమిషనర్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వ కార్యాలయం నుంచైనా సమాచారం కోరిన 30 రోజుల్లోపు పొందవచ్చని అది వ్యక్తిగతం కాకూడదన్నారు. 10 మందికి ఉపయోగపడే సమాచారమై ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏవో ఎస్వీపి కుమారి, ఐసీడీఎస్ సీడీపీవో డీ. సుధ, ఎంఈవో కె. రమేష్‌బాబు, ఈవోఆర్‌డీ దాసరి సుమతి, రిసోర్సుపర్సన్‌లు, వీర్‌వోలు సెక్రటరీలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

☛ కొరిశపాడు మండల కార్యాలయంలో సమాచారహక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు చట్టం, దరఖాస్తు చేసుకునే విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుశీల, ఎంపీడీవో సమతవాణి, సీడీపీవో కృష్ణకుమారి, ఎంఈవో పున్నయ్య, ఈవోపీఆర్‌డీ ఓబులేసు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

☛ జే.పంగులూరులో సమాచారం హక్కు చట్టంపై ఏవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో రూ.5 స్టాంపు, రూ.5 రుసుము రూపంలో, మండల, జిల్లాస్థాయి అయితే రూ. 10 ఫీజు చెలించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన వారైతే వారి రేషన్ కార్డు ధ్రువీకరణ పత్రాలు పెడితే సరిపోతుందని తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ బీ రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ కొర్రపాటి వేణుమాధవ్, డీటీ ఆది నారాయణ తదితరులు ప్రసంగించారు.

పౌరుల చేతిలో పాశుపతాస్త్రం..

కారంచేడు/చినగంజాం/యద్దనపూడి: సమాచార హక్కు చట్టం అనేది పౌరుల చేతిలో పాశుపతాస్త్రంలాంటిదని పర్చూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్. మోహన్‌రావు అన్నారు. యద్దనపూడి వెలుగు కార్యాలయంలో ఏఓ చల్లగుండ్ల ఆదినారాయణ అధ్యక్షతన సమాచార హక్కు చట్టంపై మండల, గ్రామస్థాయి అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ శ్రీనివాసరావు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వ్యవసాయశాఖ సిబ్బంది, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

☛ చినగంజాంలో ఏవో కే. భాస్కరరావు, కారంచేడులో ఏఓ సుధీర్‌బాబు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎంవీ సత్యన్నారాయణ, డీటీ సుశీల, ఎంఈఓ-2 మొలబంటి వెంకటేశ్వర్లు, విద్యుత్ ఏఈ రాంబాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హిమబిందు పాల్గొన్నారు.

సీఐటీయూ మండల కమిటీ ఏకగ్రీవం

యద్దనపూడి: సీఐటీయూకు అనుబంధంగా యద్దనపూడి మండల ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ (ప్రకృతి వ్యవసాయ సిబ్బంది) కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రమైన యద్దనపూడిలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల హనుమంతురావు ఆధ్వర్యంలో మల్లెల వెంకటరత్నం అధ్యక్షతన 11 మందితో కూడిన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా అల్లాడి కోటిబాబు, బత్తుల అంజనాదేవి, ఉపాధ్యక్షులుగా సాలిమెట్ల మెరిస్సెమ్మ, సహాయక కార్యదర్శులు తెలగతోటి నరేష్, దేవరకొండ నాగరాజు, కోశాధికారిగా గుమ్మడి శ్రీలక్ష్మి, కమిటీ సభ్యులుగా కాకాని పాపారావు, అనూష, బత్తుల పవన్‌కుమార్, కె. రెబకా, ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతురావు మాట్లాడుతూ సిబ్బంది తమ విధులు సక్రమంగా నిర్వహించి శాఖా పరంగా తమకు ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలన్నారు.

ఘనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా వ్యవస్థాపక దినోత్సవం

అద్దంకి రూరల్: బ్యాంక్ ఆఫ్ బరోడా 117 వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం స్థానిక అద్దంకి బ్రాంచ్‌లో మేనేజర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా బ్యాంక్ వ్యవస్థాపకులు సాయాజీ రావ్ గైక్వాడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గురకాయపాలెం ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక స్ఫూర్తితో సామాజిక సౌశీల్యత

చీరాల అర్బన్: మానవ మేధస్సు అనేది ఆధ్యాత్మిక స్ఫూర్తితో సామాజిక సౌశీల్యతతో జీవన ఫలదాయ దార్మిక తృప్తితో చాలా వరకు సుసాధ్యమవుతుందని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, జాండ్రపేట కృష్ణమందిరం ముఖ్య నిర్వాహకులు కోట శివశంకరరావు అన్నారు. శనివారం ఈపూరుపాలెం యువజన గ్రంథాలయం, చీరాల సహజ సాహితీ వారి సంయుక్త నిర్వహణలో రోహిణి స్కాలర్ షిప్స్ ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు, డీఆర్‌డీఓ సైంటిస్ట్ అందె మురళీవరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 8వ తరగతిలో మెరుగైన ఫలితాలను సాధించిన విద్యార్థులకు రోహిణి స్కాలర్ షిప్స్ ఇస్తున్నామన్నారు. యువజన గ్రంథాలయ ప్రధాన కార్యదర్శి పీవీఎస్ వరప్రసాద్ మాట్లాడుతూ ఈపూరుపాలెం గ్రామంలో అందరి సహకారంతో యువజన గ్రంథాలయ పురోభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఈపూరుపాలెం ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 11 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో మానవత సేవా సంస్థ అధ్యక్షుడు అంగలకుదిటి నాగవీరభద్రాచారి, సహజ సాహితీ చీరాల వ్యవస్థాపకులు వడలి రాధాకృష్ణ, గంజి పురుషోత్తం, కేతవరపు జనార్దనరావు, కూరపాటి పూర్ణచంద్రరావు, ఘంటసాల సేవా సమితి అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి, శ్రీకాంత్, చైతన్య, రహమాన్‌లు పర్యవేక్షించారు.


స్కాలర్‌షిప్‌లు అందిస్తున్న అతిథులు

రేపటి నుంచి పాఠశాలల్లో శిక్షా సప్తాహ్

కారంచేడు: జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈనెల 22వ తేదీ నుంచి 28వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శిక్షా సప్తాహ్ వారోత్సవాలను నిర్వహించాలని ఎంఈఓలు ఎంవీ సత్యన్నారాయణ, మొలబంటి వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ నూతన విద్యావిధానం ప్రవేశపెట్టిన తరువాత పరివర్తనాత్మక సంస్కరణలపై దేశవ్యాప్తంగా విద్యాభివృద్ధి చేయడంతో పాటు నిబద్ధతను తెలియజేసే దిశగా ఈకార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు స్థానికులు భాగస్వామ్యం కావాల్సి ఉందన్నారు. 22న టీఎల్ఎం ప్రదర్శించడం, 23న అభ్యాసన, సంఖ్యాశాస్త్రం నైపుణ్యాభివద్ధి, 24న క్రీడా దినోత్సవం, 25న సాంస్కృతిక దినోత్సవం, 26న సాంకేతిక నైపుణ్యాల దినోత్సవం, పర్యావరణ పరిరక్షణ సంకల్పయాత్ర, పాఠశాలల్లో పోషణ దినోత్సవం నిర్వహణ, అమ్మపేరుతో అమ్మతో కలసి మొక్కలు నాటడం, 28వ తేదీన తల్లిదండ్రుల కమిటీలు, విద్యార్థులతో సహపంక్తి భోజనాలు చేయడం వంటి కార్యక్రమాలను ప్రతి పాఠశాలలో నిర్వహించాలని వారు కోరారు.

సహ చట్టంతో అధికారుల్లో జవాబుదారీతనం


మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారిణి లావణ్య

సంతమాగులూరు (అద్దంకి రూరల్): సమాచార హక్కు చట్టం ద్వారా పరిపాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారితనం పెరుగుతుందని మండల వ్యవసాయాధికారి లావణ్య అన్నారు. రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ చావలి సునీల్ ఆదేశాల మేరకు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవసాయాధికారిణి మాట్లాడుతూ ఈ చట్టం 2005లో అమలులోకి వచ్చిందన్నారు. చట్టం ద్వారా ఏ కార్యాలయం నుంచైనా 30 రోజుల్లో సమాచారం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎంపీడీవో కాశయ్య, ఈవోఆర్డీ శివ ప్రసాద్, ఎఈవో దినేష్ కుమార్, ఏపీఎం మస్తాన్ రావు, ఆర్ఐ రామారావు, భూపాల్ రెడ్డి, వీఆర్‌వో, పంచాయతీ సెక్రటరీ, ప్రజలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి


డ్రైనేజీలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి

చీరాల: సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్ కె.చక్రవర్తి అన్నారు. శనివారం పట్టణంలోని స్వర్ణ రోడ్డు, గడియార స్తంభం, మసీదు సెంటర్, ముక్కోణం పార్కు, దండుబాట రోడ్డు, పోలేరమ్మ గుడి ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య సిబ్బంది ద్వారా జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. డ్రైనేజీలలో ఉన్న సిల్టును, చెత్తను సిబ్బంది ద్వారా తొలగించారు. అనంతరం రోడ్లపై నిలిచి ఉన్న వర్షపు నీటిని పారిశుద్ధ్య కార్మికులు ద్వారా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయాలన్నారు. ఆయన వెంట శానిటేషన్ సెక్రటరీలు, పారిశుద్ధ్య మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలకు గ్యాస్‌స్టవ్, పాత్రలు వితరణ


గ్యాస్‌స్టవ్, వంటపాత్రలు అందజేస్తున్న రోటరీ సభ్యులు

అద్దంకి రూరల్: రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో మాజీ అధ్యక్షుడు పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి సౌజన్యంతో స్థానిక కట్టకిందపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు శనివారం గ్యాస్‌స్టవ్, వంట గ్యాస్ బహూకరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సుబ్బారావు దాతలను అభినందించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు చప్పిడి రయ్య, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, మాజీ ప్రెసిడెంట్ చిన్ని మురళీ కృష్ణ, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ, పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం


ఇంటింటి సర్వేలపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

స్వర్ణ (కారంచేడు): వాతావరణంలో వస్తున్న మార్పులను బట్టి వ్యాపిస్తున్న సీజనల్ వ్యాధులు, విషజ్వరాల పట్ల వైద్య సిబ్బందితో పాటు, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని స్వర్ణ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ షాలినీ అన్నారు. శనివారం ఆమె మండలంలోని స్వర్ణ పీహెచ్‌సీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పించారు. తుఫానుల ప్రభావంతో వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయన్నారు. ఈసీజన్‌లో వ్యాధులు కూడా ఎక్కువగా వ్యాపిస్తాయన్నారు. గ్రామాల్లో ప్రజలు ప్రధానంగా పరిసరాల పరిశుభ్రతను అలవర్చుకోవాలన్నారు. తాగునీటి విషయంలోను తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలన్నారు. నీటి కాలుష్యం వలన డయేరియా, విషజ్వరాలు, డెంగీ, టైఫాయిడ్, మలేరియాలు వ్యాపిస్తాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ హస్సప్రియ, హెచ్ఈ మీనాకుమారి, హెచ్ఈఓ వీ నాగేశ్వరరావు, హెచ్‌వీ మాధురీసిఫోరా, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

ద్రోణి ప్రభావంతో జల్లులు

బల్లికురవ: అల్పపీడన ద్రోణి, తుఫాన్ ప్రభావంతో శుక్ర, శనివారాల్లో మండలంలో చిరుజల్లులతో వర్షం కురుస్తోంది. ఖరీఫ్ ఆరంభమైరుగా మెట్ట, మాగాణి భూముల్లో బోర్ల కింద సాగుచేసిన కూరగాయాలైన బెండ, కాకర, గోరుచిక్కుడు, వంగ జీవం పోసుకుని కళకళలాడుతున్నాయి. బోర్ల కింద వరి సాగు చేపట్టేందుకు నారుమళ్ల పెంపకానికి వల్లాపల్లి, గుంటుపల్లి, అంబడిపూడి, బల్లికురవ, కొత్తపాలెం, గ్రామాల్లో సమాయత్తమౌతున్నారు. చిరుజల్లులకు గ్రామాలు బురదమయంగా తయారయ్యాయి. ఓ వైపు అపరిశుద్ధ్యంతో దోమల దాడి పెరిగి ప్రజలకు నిద్ర పట్టడంలేదు. ఈ వర్షాలకు మురుగు ఉధృతి పెరిగి పగలు రాత్రి తేడా లేకండా దోమలు దాడి చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.

సమస్య పరిష్కరించాలని నిరసన


టోల్‌గేట్ వద్ద నిరసన చేస్తున్న కార్మికులు

మార్టూరు: దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను సత్వరమే పరిష్కరించాలంటూ బొల్లాపల్లి టోల్‌గేట్ సిబ్బంది శనివారం సాయంత్రం ర్యాలీ నిర్వహించారు. మండల సీఐటీయూ నాయకుడు బత్తుల హనుమంతరావు ఆధ్వర్యంలో సిబ్బంది తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ జాతీయ రహదారిపై నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు.

సాగులో మెళుకువలు పాటిస్తే లాభాలు

చీరాల టౌన్: ఇసుక భూముల్లో ఆకుకూరలు, పూలు సాగు చేసే రైతులు సాగు ఖర్చులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించాలంటే సాగులో మెళుకువలు నేర్చుకోవాలని బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు ఓబయ్య, అచ్యుతరాజు, స్వర్ణలత, రత్నకుమారి సూచించారు. శనివారం మండలంలోని కావూరివారిపాలెం గ్రామ పంచాయతీలో రైతులు సాగు చేస్తున్న మల్లెసాగు, కనకాంబరం, వేరుశనగ పంటలను వారు పరిశీలించారు. మల్లెపూల సాగులో పురుగులు, తెగుళ్ల బెడద ఉందని దీని నివారణలకు పలు సూచనలు, వాడాల్సిన ఔషధాలను రైతులను వివరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు కావూరి రమణారెడ్డి, ఏడుకొండలురెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, తారక్, తదితరులు ఉన్నారు.


రైతులకు సూచనలు అందిస్తున్న ప్రొఫెసర్లు

కుష్టు రోగులకు దుప్పట్లు పంపిణీ


రోగులకు దుప్పట్లు అందజేస్తున్న దాత

వేటపాలెం: రామన్నపేట పంచయతీ శివారులోగల లెప్రసీ కాలనీలోని రోగులకు దుప్పట్లు, భోజనం శనివారం అందజేశారు. పందిళ్లపల్లికి చెందిన నరాల శెట్టి సత్యనారాయణ, సత్యవతి కుమార్తె లీలా ప్రసన్న అందజేసిన దుప్పట్లను 60 మంది రోగులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బండ్ల బాబు, యారాజు అరుణ్ బాబు, కర్ర కుమార్ స్వామి, జ్యోషి పాల్గొన్నారు.

నేడు బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనం

చీరాల టౌన్: బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని రోటరీ కమ్యూనిటీ హాలులో బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని నిర్వాహకులు మస్తాన్‌రావు, యానాదిరావులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనంలో చీరాల ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్యను సన్మానిస్తున్నామని కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్నీ బీసీ కులాల ప్రతినిధులు అధికసంఖ్యలో హాజరు కావాలని నిర్వాహకులు సూచించారు.